# కేసీఆర్ చొరవతోనే
# ఆలేరుకు సాగునీరు




**మోటకొండూరు, –నవభూమి:** కేసీఆర్ చొరవతోనే నేడు ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు వస్తున్నాయని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులను నిర్మించిన కేసీఆర్, రాష్ట్ర రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చారని చెప్పారు. ఈప్రాజెక్టులకు సంబంధించిన కాల్వలను నియోజకవర్గంలో పూర్తి చేసినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ తట్టెడు మట్టి ఎత్తలేదన్నారు. అలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు వస్తున్నాయంటే , అవి ముమ్మాటికి కేసీఆర్ వల్లే అన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, దీంతో దళారులకు ధాన్యాన్ని అమ్ముకుని నష్ట పోతున్నారని ఆరోపించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భూమండ్ల అయిలయ్య మాతృమూర్తి ఎట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజా జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మాజీ మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదగిరి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, గడ్డమీది రవీందర్, బురాన్, జంగారెడ్డి, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

# 99.70 శాతం సర్వే పూర్తి



**యాదాద్రి –నవభూమి:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. జిల్లాలో ఇప్పటివరకు 99.70శాతం మేర సర్వే పూర్తయింది. త్వరలో సర్వేను వంద శాతం పూర్తి చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సర్వే నిర్వహణతోపాటు డేటా ఆన్‌లైన్‌లో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ని లిచింది. ఈ సర్వే ద్వారా జిల్లాలో మొత్తం 2,60,5 59 కుటుంబాలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు.జిల్లాలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,47,354 గృహాలకు అధికారులు తొలుత స్టిక్క ర్లు అంటించి ఆ తరువాత కుటుంబ వివరాలను సేకరించారు. ప్రతీ 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించారు. జిల్లాలో మొత్తం 1800బ్లాక్‌లు వచ్చా యి. ఒక్కో బ్లాక్‌కు ఒక ఎన్యూమరేటర్‌ను కేటాయించారు. వారు నవంబరు 6, 7, 8 తేదీల్లో ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. 9వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు సర్వే చేపట్టారు. ఒక్కో ఎన్యూమరేటర్ రోజుకు 10 ఇళ్ల చొప్పున 15 రోజుల్లో 150ఇళ్ల సర్వే పూర్తి చేశారు. జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్‌లో 250 ఇళు ్ల ఉంటే మొదటి 150 ఇళ్లకు ఒకరు, మిగతా 100 ఇళ్లకు ఇంకో ఎన్యూమరేటర్‌ను కేటాయించారు. ఈ బ్యాక్‌లను 100/ఎ, 100/బీగా గుర్తించారు. అధికారుల నిర్వహించిన సర్వేలో జిల్లాలోని 17 మండలాల్లో మొత్తం 2,60,559 కుటుంబాలు ఉన్నట్టు లెక్కతేలింది. ఇప్పటివరకు 99.70శాతం మేర సర్వే పూర్తయింది. ఇప్పటివరకు 2.47లక్షల మేరకు డాటా అప్‌డేషన్ పూర్తయింది. మొత్తం 98.72శాతం మేర డేటా ఎంట్రీ పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా డేటా ఎంట్రీ కేంద్రాల్లో లాగిన్‌లు పెంచి, ఆపరేటర్లతో పకడ్బందీగా చేపడుతున్నారు. ఇంటింటి సర్వే వివరాలు ఏ రోజుకారోజు మండలాల వారీగా అధికారులు పర్యవేక్షణలో 10మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్ చేస్తున్నారు. డేటా ఎంట్రీ అనంతరం సమగ్ర వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నారు.




నవభూమి
నల్లగొండ
అనుబంధం
02 డిసెంబర్,2024 సోమవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


## ప్రభుత్వం అండగా ఉంటుంది సమస్యలుంటే
# తెలియజేయండి

◆ విద్యార్థినులను కోరిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్, 1:**–దామరచర్ల మండలం వాచ్య తండాలోని తెలంగాణ ఆదర్శ బాలికల పాఠశాలను ఆదివారం ఆకస్మికంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సందర్శించి విద్యార్థులను కలిసి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి విద్యార్థులందరికీ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంగా మెస్ చార్జీలు పెంచారన్నారు. విద్యార్థులందరూ మంచిగా ఆహారం తీసుకోవాలి, మంచిగా చదువుకొని సమాజానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా ఉండాలని అన్నారు.అలాగే ఆహారం విషయంలో గానీ బుక్స్ విషయంలో గానీ ఎలాంటి అవసరాలున్నా, ఎలాంటి సమస్యలున్నా నేరుగా తెలియజేయండి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.అనంతరం నిర్వాహకులతో మాట్లాడుతూ నిన్న అధికారులతో నిర్వహించిన తనిఖీల్లో నియోజకవర్గంలో ఉన్న అన్ని హాస్టల్స్ లో ఈ హాస్టల్ పైనే ఫిర్యాదులు వచ్చాయన్నారు.మరలఆహారం విషయంలో ఎలాంటి నాణ్యత రహితంగా ఉన్నట్టు విద్యార్థుల నుంచి గానీ మేము సందర్శించినప్పుడు గానీ తెలిసినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



# జిల్లా సమస్యల పరిష్కారం, సమగ్రాభివృద్ధికి బలమైన పోరాటాలు

## అవంతిపురం వెంకటేశ్వరాలయంలో కార్తీక మాసం పూజలు



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 1:-** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణం వెంకటేశ్వర స్వామి దేవాలయం సరస్వతి దేవాలయం ఆదివారం కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా ఆలయ ధర్మకర్త డాక్టర్ టి.శరత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గురుదేవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. సరస్వతి అమ్మవారి దేవాలయంలో సర్వదేవత హోమం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అస్టాలపూర్ అష్టోత్తర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర రావు, గ్రామ పెద్దలు రావు, గ్యాస్ జయశంకర్, రామ్మూర్తి, చెన్నూరు రంగారావు, అర్చకులు రాధాకృష్ణ, ఆచార్యులు పరశురాం, ఆలయ ఇఓ రామచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు

## అంతర్ జిల్లా బేస్ బాల్ జట్ల ఎంపిక



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 1:-** 4వ అంతర్ జిల్లా బేస్ బాల్ జట్ల ఎంపిక ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగినట్లు నల్గొండ జిల్లా బైస్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాల్గవ అంతర్ జిల్లా బేస్ బాల్ క్రీడల్లో ఎంపికైన మహిళా జట్లు జగిత్యాల జిల్లాలో ఈనెల 7, 8, 9న జరిగే నాల్గవ సీనియర్ అంతర్ జిల్లా బేస్ బాల్ టోర్నమెంట్ లో ఈ జ ట్లు పాల్గొంటాయన్నారు. అదేవిధంగా ఈనెల 13, 14, 15న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే టోర్నమెంట్ లో ఈ జట్లు పాల్గొంటాయన్నారు. మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ బాబుయాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనగా కార్యక్రమానికి నల్గొండ జిల్లా నలుమూలల నుండి 160 మంది పురుష, మహిళా క్రీడాకారులు ఎంపికలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. వారిలో పురుషుల నుండి 18, మహిళల నుండి 18 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. వారే కాకుండా స్టాండ్ బై పద్ధతిలో ఇరువిభాగాల నుండి ఏడుగురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిఈటీలు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, బాల్తి వెంకటరత్నం, మద్ది వెంకటేశ్వర్లు, కబడ్డీ సీనియర్ క్రీడాకారుడు జంగా లక్ష్మణ్ యాదవ్, ఉస్మాన్, సూర్యాపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జోజి, సుజాత, సునీల్, నాగమణి, మంజుల, సంతోష్ ఉన్నారు.

## నిశ్శబ్దాన్ని ఛేదిస్తున్నారు

**సూర్యాపేట-నవభూమి:** హెచ్ఐవీ (ఎయిడ్స్) సమాజాన్ని వణికించింది. గతంలో అవగాహన లేక ఎక్కువ మంది వ్యాధిగ్రస్థులు ఉండేవారు. హెచ్ఐవీ శారీరక సంబంధాలతో వ్యాపించే వ్యాధి కావడంతో ఎవ్వరికీ చెప్పుకోలేక, అవగాహన లేక వ్యాధి తీవ్రత ఎక్కువై మృత్యు ఒడికి చేరినవారు ఉన్నారు. ప్రజలు భయాందోళనకు గురవుతున్న నేపథ్యంలో ఎయిడ్స్‌ను అంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా హెచ్ఐవీ దరిచేరకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించింది. వ్యాధిగ్రస్తులు సైతం ముందుకు వచ్చి చికిత్స తీసుకోవడం ప్రారంభించారు. క్రమంగా హెచ్ఐవీ ఉమ్మడి జిల్లాలో తగ్గుముఖం పడుతూ వచ్చింది. అయితే ఇటీవల ఎయిడ్స్ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షల్లో నూతనంగా వ్యాధిగ్రస్తులను గుర్తించారు. వారికి ఉచితంగా మందులు అందిస్తున్నారు. డిసెంబరు 1 ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం

## జిల్లా సమస్యల పరిష్కారం,
# సమగ్రాభివృద్ధికి బలమైన పోరాటాలు

- నేటి నుంచి సీపీఎం జిల్లా 21 వ మహాసభలు
- బహిరంగసభకు వేలాదిగా తరలిరావాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్రెడ్డి





**మిర్యాలగూడ** నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో సమస్యల పరిష్కార దిశగా బలమైన పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేస్తామన్నారు. దీనికోసం మిర్యాలగూడలో జరిగే సిపిఎం 21వ జిల్లా మహాసభలు వేదిక కాబోతున్నాయని తెలిపారు. గత 3 సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించామని, పాదయాత్ర చేపట్టామని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రాజెక్టుల సందర్శన చేపట్టామని చెప్పారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వీటి పరిధిలో ఉన్న మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని కోరారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. మూసి నదీ శుద్ధీకరణలో భాగంగా మూసి ప్రాజెక్ట్ లో పూడిక తీత పనులు, గేట్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో 17 మండలాలు పెండింగ్లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలి దినాలు పెంచాలని రోజు కనీసం 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు దీని కోసం చట్టం చేయాలని బడ్జెట్లో నిధులు పెంచాలని కోరారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేపడతామన్నారు.బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి....సోమవారం మిర్యాలగూడలో జరిగే సిపిఎం మహాప్రదర్శన భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సుమారు 10 నుంచి 15 వేల మందితో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. దీనికిగాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. సభ ప్రాంగణాన్ని వారు పరిశీలించారు. బహిరంగ సభకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ నెల 3, 4న స్థానిక బృందావన్ గార్డెన్ లో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని సుమారు 600 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు సీనియర్ నాయకులు పెన్నా అనంతరామశర్మ నగర్లో ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 409 శాఖల మహాసభలను పూర్తి చేసుకుందామన్నారు. 4182 మందితో సభ్యత్వం కలిగి ఉందన్నారు. బహిరంగ సభకు అనువర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భావాండ్ల పాండు, పి.శశిధర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేష్ ఖమ్మంపాటి శంకర్, నాయకులు రొండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 3 నుండి 9వరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో విజయోత్సవాలు

**మిర్యాలగూడ నవభూమి డిసెంబర్ 1:-** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో ఈ నెల 3 నుండి 9 వరకు విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ఆదివారం విలేఖరులకు తెలిపారు. ఈ నెల 3నుండి 9 వరకు 6 రోజులు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, తెలంగాణ అమర వీరుల స్తూపం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జాతీయ నాయకుల విగ్రహాలను విద్యుద్దీపాలతో అలంకరించనున్నట్లు తెలిపారు. పట్టణంలో 2కె రన్, మున్సిపల్ పనులు, మహిళాశక్తి యూనిట్ల ప్రారంభోత్సవం, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, పట్టణ ప్రముఖులు, ప్రముఖ నాయకులతో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ, చెత్తా చెదారం తొలగించడం, ముగ్గుల పోటీలు, మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం, పబ్లిక్ టాయిలెట్స్, ప్రభుత్వ పాఠశాలలు, మత, చారిత్రాత్మక కట్టడాల, సంబంధ ప్రార్థన ప్రదేశాల వద్ద స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పారిశుధ్యం, పారిశుధ్య కార్మికులకు పీపీఇ కిట్లు, భద్రత సామాగ్రి పంపిణీ, మహిళా శక్తి కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజ్ చెక్కుల పంపిణీ, పారిశుధ్య కార్మికులకు సన్మానం, ఇందిరా మహిళా స్టాల్స్ ప్రదర్శన చేయనున్నారు ఆయన తెలిపారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ పర్యావరణ ఇంజనీర్ శ్వేతలున్నారు.

కమిషనర్ యూసుఫ్



## రాజీవ్ ఔట్ డోర్ స్టేడియం వెంటనే నిర్మించాలి

**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 1:-** మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపులోని రాజీవ్ స్టేడియంలో ఆక్రమణలు తొలగించాలని, అద్దెలకు ఇచ్చి స్వాహా చేస్తున్నారని సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు సుదినబోయిన శ్రీనివాస్ (ఎస్ఎస్పి) కోరారు. ఎన్ఎస్పీ క్యాంపు ఖాళీ మైదానాన్ని జిల్లా క్రీడామండలికి కేటాయించాలని కే.శేలు దాశరాజు వేణు పోరాట ఫలితంగా 1989లో అప్పగించారని, ఇండోర్ స్టేడియం నిర్మించి ఔట్ డోర్ స్టేడియం నిర్మాణం మరిచారని ఆయన

**సీనియర్ క్రికెట్ ఎస్ఎస్పీ**

అన్నారు. నేటివరకు నిర్మించలేదని ఆయన ఆరోపించారు. స్టేడియం ప్రహరీ గోడల వెంట బడ్డీ కొట్లు వెలుస్తున్నాయని ఆయన తెలిపారు. స్టేడియంను, పక్కా భవనాలను జిల్లా క్రీడా మండలి అధికారులు అద్దెకిస్తున్నారని, క్రీడ శిక్షణ పేరిట డబ్బులు తీసుకుంటున్నారని విమర్శించారు. తాను అడిగితే బెదిరిస్తున్నారని తెలిపారు. తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 01** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎస్ ఎస్ సి బ్యాచ్ 2006-07 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థి దశలో ఉన్న జ్ఞాపకాలను నెమరు అనంతరం ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరకొండ అశోక్, ఏలే ఉమాశంకర్, దోర్నాల శ్రీనివాస్, దేవరకొండ దయాకర్ పూర్వ విద్యార్థులు రజిని,లలిత,శోభ, శ్రీలత,శ్రీవాణి, కవిత, ఝాన్సీ,సౌజన్య,స్వాతి, శ్వేత,తేజ, లక్ష్మి, భవాని, నాజియా,సరిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాలనీ సంకేతపు బోర్డులో ఏర్పాటు

## సంకేతపు బోర్డులను ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 01** భూధాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం మార్కండేయ నగర్ కాలనీలోని జై శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ సంకేతపు బోర్డులను ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు, కౌన్సిల్ సభ్యులు జల్ది యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన సంఘం ఆధ్వర్యంలో కాలనీ అభివృద్ధి పట్ల శ్రద్ధ వహించడం గొప్ప విషయం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రమాదవశాత్తూ ట్రాలీ టైర్ కింద నలిగి డ్రైవర్ మృతి



**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 1:-** మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పేరుపొంగు మదన్ (23) ట్రాక్టర్ ట్రాలీ టైర్ కింద పడి మరణించాడని రూరల్ ఎస్ఐ పి.లోకేష్ ఆదివారం తెలిపారు. వరికోత మిషన్ పై డ్రైవరు కూలి పనికి వెళ్ళి లక్షీపురం గ్రామ శివారులోని పాతకోటి శ్రీను కౌలుకు చేస్తున్న పొలంలో పనిచేస్తు శనివారం సాయంత్రం నెంబరు గల ఐషర్ ట్రాక్టర్ ట్రాల్లి నడుపుతూ వరికోత మిషన్ లోని వడ్లను ట్రాక్టర్ ట్రాల్లిలో పోయుటకి దగ్గరికి పెట్టె క్రమంలో మలుపుచు అదుపుతప్పి ప్రమాదవశాత్తు క్రింద పడిపోగా ట్రాక్టర్ స్టార్టింగ్ తోనే ముందుకు వెళ్తూ ట్రాల్లి టైరు మృతుని తలమీదుగా వెళ్లిపోగా, తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు. ఆదివారం మృతుని భార్య ప్రజిత ఇచ్చిన ఫిర్యాదు పైన కేసు నమోదు చేశారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనంతరం శవాన్ని వారికి అప్పగించారు. మృతుడికి ఇద్దరు కొడుకులు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో చేస్తున్నామన్నారు.

# ఉన్నత చదువుల ద్వారానే ఉజ్వల భవిష్యత్తు

◆ జిల్లా కలెక్టర్ హనుమంతరావు ◆ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 01** విద్యార్థులు ఉన్నతంగా చదువుల్లో రాణించడం ద్వారానే భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. పురపాలక కేంద్రంలో ఆదివారం ప్రజా విజయోత్సవాల లో భాగంగా జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల సందర్భంగా ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి గణితంలో ప్రశ్నలను విద్యార్థులను సంధించారు. విద్యార్థులు చదువుల పట్ల క్రమశిక్షణ వహించాలని ఆయన వారికి సూచించారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులకు రానున్న 100 రోజులు కీలకమని ఉన్నతంగా చదవడం ద్వారానే అన్ని సాధిస్తామని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి అవుతున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9వ తారీకు వరకు అన్ని శాఖలతో విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వే 98 శాతం పూర్తయిందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఇప్పటికే 370 కోట్లను అందించామని ఆయన తెలిపారు రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా ధాన్యం కొనుగోలు కేంద్రంలో మొదటి స్థానం గా నిలుస్తుందని ఆయన అన్నారు ఇంకా 21 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవడ్లకు సంబంధించిన ధాన్యం సేకరణ జరుగుతుందని త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజనం , హాస్టల్ లోని భోజనం నాణ్యతను పెంచే విధంగా మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఫుడ్ సేఫ్టీ కమిటీలను నియమిస్తున్నామని ఆయన తెలిపారు.సీఎం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన నాణ్యతను పెంచే విధంగా 678 మందితో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి నాణ్యతను ఏకకాలంలో పరిశీలించే విధంగా త్వరలోనే ఏర్పాటులో జరుగుతున్నాయని ఆయన అన్నారు. హాస్టల్లోని వసతుల కల్పన కోసం ఇప్పటికే హాస్టల్ రాత్రి బస చేసామని ఇందులో పరిశీలించిన చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించామని ఆయన తెలిపారు హాస్టల్ ఏ కాగా అంగన్వాడీలో ,పీహెచ్సీలు లో అందించే ఆహార నాణ్యతను కూడా పరిశీలిస్తామని ఆయన పేర్కొన్నారు,సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజన అందించే లక్ష్యంగా పనిచేసే దిశగా ముందుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంఈఓ ప్రభాకర్, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు కరుణాకర్, మనోహర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ మలిదశ అమరుడైన

# పోలీస్ కిష్టయ్యకు ఘననివాళి

**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 01** కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ మండల మహాసభ నాయకులు. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం తెలంగాణ మలిదశ అమరుడైన పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 15 వ వర్ధంతిని పురస్కరించుకొని ముదిరాజ్ మండల మహాసభ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహాసభ అధ్యక్షుడు గుండ్ల భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కృష్ణయ్య చేసిన ప్రాణ త్యాగం ఎనలేనిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నాయకులు జింకల బసవయ్య, జింకల యాదగిరి, చింతల రామచంద్రం వి వనం అశోక్, జింకల భాష, వనం శ్రీనివాస్, జింకల కుమార్ ,తదితరులు ఉన్నారు.



